RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి193 పేజీలు 04 మంగళవారం30డిసెంబర్2025

# కొత్త జిల్లాల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం








**మన సాక్షి గొంతుక డెస్క్** ఏపీ ప్రభుత్వం రాష్ట్ర పాలనా సౌలభ్యం, ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసే ఉద్దేశంతో కీలకమైన నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్తగా 3 జిల్లాల ఏర్పాటుకు అలాగే కొన్ని నియోజకవర్గాల మార్పులకు సోమవారం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.రాయలసీమ ప్రాంతంలో కీలకమైన మదనపల్లెను కేంద్రంగా చేసుకుని కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ప్రకటించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం కోసం రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు ఆమోదం లభించింది.జిల్లాల భౌగోళిక సరిహద్దులు, పరిపాలనా సౌలభ్యం కోసం కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి నియోజకవర్గాన్ని కొత్తగా ఏర్పడనున్న మదనపల్లె జిల్లాలోకి మారుస్తున్నారు. గతంలో అన్నమయ్య జిల్లాలో భాగంగా ఉన్న రాజంపేట నియోజకవర్గాన్ని తిరిగి కడప (వైఎస్ఆర్) జిల్లాలో విలీనం చేసే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అన్నమయ్య జిల్లా పరిధిలోని రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి జిల్లాకు మారుస్తున్నారు.

# ప్రతి సభ్యుడిని మేము గౌరవిస్తాం

**మన సాక్షి గొంతుక డెస్క్** తెలంగాణ శాసనసభలో ఇవాళ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తాను ఎందుకు షేక్‌హ్యాండ్ ఇచ్చానన్న విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి సభ్యుడిని మేము గౌరవిస్తాం. ఈ రోజే కాదు.. ఆసుపత్రిలో కూడా కేసీఆర్‌ను కలిశాను. మేము ఇద్దరం మాట్లాడుకున్నది మీకెలా చెబుతాం. కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా పలకరించాను.కేసీఆర్ వెంటనే ఇంటికి ఎందుకు వెళ్లారన్న విషయాన్ని ఆయననే అడగాలి. పార్లమెంట్ సెంట్రల్ హాల్ మాదిరి ఇక్కడ సెంట్రల్ హాల్ ఉంటుంది. ఎమ్మెల్యేలు, మంత్రులు అందరికీ యాక్సెస్ ఉంటుంది. మాజీ ఎమ్మెల్యేలకు కూడా సెంట్రల్ హాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం" అని తెలిపారు.



# తిరుమల లో సీఎం రేవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక డెస్క్ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీనివాసుడి దర్శనార్థం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుమల చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు జిల్లా అధికారులు స్వాగతం పలికారు.

# రేవంత్ తిట్లు నాకు దీవెనలే..

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేస్తున్న వ్యాఖ్యల గురించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూసీఎం తిట్లను తాను దీవెనలుగానే భావిస్తానని అన్నారు. ప్రభుత్వం చేసే తప్పులను, దోపిడీని తాను అడ్డుకుంటున్నందుకే రేవంత్ రెడ్డికి కోపం వస్తోందని ఎద్దేవా చేశారు. అయితే, తనను తిట్టినా భరిస్తాను కానీ, తెలంగాణ జాతి పిత కేసీఆర్‌ను విమర్శిస్తే మాత్రం సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వం అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు.




# సర్పంచ్, ఉప సర్పంచ్ ఇద్దరూ కీలకమే!

మన సాక్షి గొంతుక డెస్క్ గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ రూరల్ ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ డాక్టర్ జి శ్రీజన ఉత్తర్వులను జారీ చేశారు. 2019 జూన్ 17న అప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది. ఆ బాధ్యతలను కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# కొత్త పోలీస్ కమిషనరేట్‌లు..




**మన సాక్షి గొంతుక డెస్క్** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఉన్న మూడు పోలీస్ కమిషనరేట్‌లను పునర్ వ్యవస్థీకరించి నాలుగు కమిషనరేట్‌లుగా విస్తరించనుంది.మేరకు ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి (రాచకొండ కమిషనరేట్ స్థానంలో) , ఫ్యూచర్ సిటీ ఇలా నాలుగు ప్రాంతాల్లో నాలుగు కమిషనరేట్లను ప్రభుత్వం విస్తరించనుంది. ఈ మేరకు నలుగురు ఐపీఎస్ ఆఫీసర్‌లను బదిలీ చేసింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి-భువనగిరి ప్రాంతాన్ని ప్రత్యేక పోలీస్ యూనిట్‌గా ఏర్పాటు చేసి జిల్లాకు ప్రత్యేకంగా ఎస్పీని నియమించనున్నారు. జీహెచ్ఎంసీ పరిధి విస్తరణ నేపథ్యంలో ఈ మార్పులు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది

మన సాక్షి
గొంతుక
మంగళవారం30డిసెంబర్2025



## డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ షహబుద్దీన్ ఖాన్

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ.. 5వ వార్డు మెంబర్ షాహబుద్దీన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంచే పవన్, బూర్గుల నవీన్ కుమార్, తోట్ల నరసింహ, గ్రామ సంఘం వివోఏ వెంకటేష్ తో పాటు మహిళలు లావణ్య, పల్నాటి అశ్విని, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## సీసీ కెమెరాల ఏర్పాటు రాణమ్మ యేసు రత్నం





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... 8వ వార్డు మెంబర్ రాణమ్మ యేసు రత్నం ఇచ్చిన మాట ప్రకారం వార్డులో ఇప్పటికే... వీధిలైట్లు, మోటార్లు రిపేర్ చేయించి నీటిని సరఫరా చేయించడం, సిసి కెమెరాలు పెట్టించడం, డ్రైనేజ్ పనులు వేగవంతం చేయడం లాంటి అభివ ృద్ధి కార్యక్రమాలలో ముందుకు దూసుకెల్లడం జరుగుతుంది వార్డు మెంబర్ మహిళా కావడంతో.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క ృపానందం, మరియు యువ నాయకులు నవీన్ కుమార్ వాటిలో ఉన్న పనులన్నీ దగ్గరుండి చూసుకుంటూ ప్రజలలో మంచి ఆదరణ పొందడం జరుగుతుంది వార్డుని ఆదర్శంగా ఉండే విధంగా చూస్తామని తెలియజేశారు

## గల్వగూడెం లక్ష్మమ్మ కుటుంబానికి అండగా బిజెపి పార్టీ

బిజెపి పార్టీ తరపున 15,000/- రూపాయల ఆర్థిక సహాయం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. గల్వగూడెం లక్ష్మమ్మ మరణ వార్త తెలుసుకున్న బిజెపి నాయకులు.. మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, 6వ వార్డు మెంబర్ గణపురం మహేందర్, 9వ వార్డు నెంబర్ తలారి రాజు, ఆర్థిక సహాయంగా బిజెపి పార్టీ తరపున 15000 రూపాయలు కుటుంబానికి అందజేయడం జరిగింది బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో ఎక్కడ ఏం జరిగినా ఏ పార్టీ అని చూడకుండా మేము ముందుండి మా వంతు సహకారం ప్రజలకు అందజేస్తాం అని గ్రామ ప్రజలకు భరోసా ఇస్తూ .. పేద ప్రజల పట్ల ఎప్పుడు మా యొక్క పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉంటారు అని తెలియజేశారు. గల్వగూడెం కుటుంబానికి బిజెపి పార్టీ నాయకులు పగాడ సానుభూతి తెలియజేయడం జరిగింది

# ఏడాది కాలంలో నేరాలను అదుపులోకి తెచ్చిన మెదక్ పోలీసులు



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 29 2025 సంవత్సరంలో మెదక్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాద మరణాలు సుమారు 29 శాతం తగ్గినట్లు జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు వెల్లడించారు. అలాగే ఆర్థిక లాభం కోసం జరిగిన దోపిడీలు, ఆస్తి వివాదాల నేపథ్యంలో జరిగిన హత్యలు, రాత్రి సమయాల్లో ఇళ్లలో జరిగిన దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు 2024 సంవత్సరంతో పోల్చితే 2025లో గణనీయంగా తగ్గినట్లు తెలిపారు.ఈ విజయాలు సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, అలాగే వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్ల సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. నిరంతర పర్యవేక్షణ, పోలీసుల ద ృశ్యమానత పెంపు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలపడిందని తెలిపారు. ఫలితంగా ప్రజా భద్రత మెరుగుపడి, పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు.2024తో పోల్చితే 2025లో రోడ్డు ప్రమాదాలు 29 శాతం తగ్గుదల నమోదు కావడం సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 2 గంటల పాటు వాహన తనిఖీలు చేయడం వలనే రోడ్డు ప్రమాద మరణాలు ఘననీయంగా తగ్గిందని స్పష్టం చేశారు.అలాగే 2024తో 6500 కేసులు నమోదు చేయగా 2025 సంవత్సరంలో మొత్తం 11,800 డీడీ (%ణణ%) కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.గేమింగ్ యాక్ట్ కేసుల వివరాలు:2024 సంవత్సరంలో గేమింగ్ యాక్ట్ కింద 38 కేసులు నమోదు కాగా, 265 మంది అరెస్టు చేయడం జరిగిదని, రూ.9 లక్షల 70 వేల నగదు సీజ్ చేయడం జరిగింది.2025 సంవత్సరంలో గేమింగ్ యాక్ట్ కింద 73 కేసులు నమోదు కాగా, 472 మంది అరెస్టు చేయడం జరిగి, రూ.18 లక్షల 18 వేల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.డయల్%--%100 కాల్స్ వివరాలు:2024 సంవత్సరంలో డయల్%--%100కు సుమారు 38,000 కాల్స్ రాగా, సగటు స్పందన సమయం 8 నిమిషాలుగా ఉండేదని తెలిపారు.2025 సంవత్సరంలో 37,872 కాల్స్ అందగా, సగటు స్పందన సమయం 4.33 నిమిషాలకు తగ్గిందని వెల్లడించారు.అలాగే గ్రామపంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో కీలక పాత్ర పోషించామని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వెల్లడించారు.

ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి , ఇంజనీరింగ్,పోలీస్,ఫారెస్ట్, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా ఇసుక కొనుగోలు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సాండ్ బజార్లో నిలవ చేస్తాం అన్నారుఇప్పటికే నర్సాపురంలో సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని, మెదక్ లో తొందరలో ప్రారంభించుకోబోతున్నామని

ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా, యంత్రాలు ఉపయోగించి సాండ్ ను రవాణా చేసిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

ఎక్కడైతే ఇసుక అవసరం ఉంటుందో టీజీఎండిసి ద్వారా ద్వారానే కొనుగోలు చేయాలన్నారు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఒక ఫార్మాట్ అందించడం జరిగిందని, ఇసుక అవసరాలను అందులో పొందుపరిచి అందజేయాలన్నారు .ఇలా చేయడం ద్వారా సాండ్ బజార్లో వారికి అవసరం అవసరానికి తగ్గట్టుగా ఇసుక అందుబాటులో ఉంచుతామన్నారు, ఇల్లీగల్ మైనింగ్ ఎక్కడ జరగకూడదాని, మైనింగ్ జరుగుతున్నట్లు ఇనార్మేషన్ ఉంటే తెలపండి చట్టాలకు అనుగుణంగాతక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .ఇల్లీగల్ సాండ్ మైనింగ్ ల ఏరియాలలో సీసీటీవీ ల కెమెరా ల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు .వాటిని ఆధారాలుగా చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.

ఫారెస్ట్ ల్యాండ్ నుంచి ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఉందన్నారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తనిఖీలు నిర్వహించి

అటువంటి వారికి చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సాండ్ బజార్ ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉందని తప్పనిసరిగా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలన్నారు.ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్యడిఆర్ఓ భుజంగరావు, ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓశ్రీనివాసరావు,ఈడి మైన్స్ సంజయ్ కుమార్, డీఎస్పీపీ ప్రసన్నకుమార్, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ పోలీస్, పోలీస్,అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ చట్టం ప్రతి సామాన్యునికి వజ్రాయుధం డిఆర్ఓ భుజంగరావు



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (సమాచార హక్కు) చట్టం 2005, ద్వారా పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కలిగిందని... తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని డి ఆర్ ఓ భుజంగరావు అన్నారు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ శాఖల అధికారులకు కలెక్టరెట్ లోని మినీ కానెరేన్స్ హల్ లో సోమవారం చట్టం మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ భుజంగ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులకు (సమాచార హక్కు) చట్టంపై పూర్తి అవగాహన తప్పనిసర అని పేర్కొన్నారు .ప్రజలు అడిగే సమాచారాన్ని సరైన సమయంలో, ఖచ్చితత్వంతో అందించాలీ అంటే చట్టం లో ఉన్న అన్ని అంశాలు క్షుణ?ం గా తెలిసి ఉండాలన్నారుప్రతి కార్యాలయంలో పబ్లిక్ ఇనార్మేషన్ ఆఫీసర్ అప్పిలేట్ అథారిటీలు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు తీసుకోవలిసిన చర్యల పైన, చట్టం లోని నిబంధన లను అధికారులకు వివరించారుఈ కార్యక్రమంలో అధికారులు.,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీలాంటి వాళ్లను దేవుడు చల్లగా చూడాలయ్యా



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపగా నరసింహ, మరియు ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, ఆసరా పింఛన్ ఎన్నో సంవత్సరాలుగా ఇంతకుముందు పెద్దపులి నాగారం గ్రామానికి వెళ్లి తెచ్చుకునే వాళ్లు అలాంటి ఇబ్బందులు కలవకూడదు అనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కలిసి నూతనంగా ఎన్నికైన వెంటనే గ్రామంలోని వ ృద్ధాప్య పింఛన్లు ఇప్పించాలని నిర?యించుకోవడంతో.. సొంత గ్రామం నందుపల్లి లోనే చేయూత పింఛన్ అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వార్డు మెంబర్లు.. దేశపగా సంతు, రంగుల యాదమ్మ, మహేందర్, ఆకంపల్లి శ్రావణి, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలో పింఛన్ ఇప్పించడంతో.. వికలాంగులు వితంతులు ఒంటరి మహిళలు నూతన పాలకవర్గానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# రైతుల వ్యవసాయ పంటల పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఎం ఎల్ ఎ రాజ్ ఠాగూర్ సతీమణి



రామగుండం పట్టణం .మన సాక్షి .గొంతుక.రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మేరకు రైతులను కలిసిముచ్చటించిన-రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామంలోరామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాగూర్ సతి మణి మనాలి ఠాగూర్ పర్యటించి పొలాల్లో నాట్లు వేసిన రైతులను కలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సాగు పరిస్థితులు, పంటల వివరాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు.అలాగే నాడు నేడు ఒక అధికారం లేకున్నా ఉన్న ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకే నేను అంకితం అంటూ మన రాజన్న మీ వెంటే ఉంటూ మీకు సహాయ,సహకారాలు అందిస్తూ ఉండడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యేగా ఉన్నా కూడా లేకున్నా కూడా మీకు ఎప్పుడు ఆపద వచ్చిన నేనున్నానంటూ మీకు సేవలు చేస్తూ మీ అన్న రాజు ఠాగూర్ ఎప్పుడు మీకు తోడుగా ఉంటాడని మీకు సేవకుడిగా సేవ చేస్తాడని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ తెలిపారు.అనంతరం రైతులు మాట్లాడుతూ గత పాలనలో ఒక్క పంటకే నీళ్లు రావడం ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కృషితో రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందుతుండటంతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామనితెలిపారు.సాగునీటిసదుపాయాలు మెరుగుపడడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిందని, రైతులజీవనప్రమాణాలుమెరుగయ్యాయని పేర్కొంటూ, ఇందుకు కారణమైన ఎమ్మెల్యే కి రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ను తదితరులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రజలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అడ్డుకునే వారిని రాజకీయ సమాధి చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 29 హైదరాబాద్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న పార్టీలను రాజకీయ సమాధి చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు సోమవారం నాడు ఆయన నేరేడు చర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో 42% బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని ఇట్టి విషయాన్ని బీసీ లందరూ గమనంలో ఉంచుకొని రాబోయే రోజుల్లో జరగనున్న అన్ని ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధం కావాలని, అలాగే బిఆర్ఎస్ పార్టీ కూడా బీసీల పట్ల దొంగ నాటకాలు ఆడుతున్నారని అధికారంలో ఉన్నంతసేపు బీసీలకు చేయాల్సిన ద్రోహం చేసి ఇప్పుడు బీసీల పట్ల అవాజ్యమైన ప్రేమ కురిపిస్తున్నారని ఇదంతా బీసీలు గమనిస్తూనే ఉన్నారని అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల పాటు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ జ్యోతిరావు పూలే వర్ధంతి మరియు జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి కనీసం పూలమాల కూడా వేయలేదని అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేకపోయారని, బిసి ఎమ్మెల్యేలకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని అలాంటి దుర్మార్గమైన దొర కేసీఆర్ అని అలాంటి వారు ఇప్పుడు బీసీల పట్ల వల్ల మాలిన ప్రేమ కురిపించటం వెనక ఆంతర్యం ఏమిటో అందరికీ తెలుసునని ఆయన అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు కొరకు ఆర్డినెన్స్ జారీ చేసిందని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపాలని అందుకు రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా నిలబడి రిజర్వేషన్ సాధించుకోవాలని ఆయన కోరారు.ధర్నా కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తి%అఱ% శ్రీనివాస గౌడ్ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్ రైతు సంఘం నాయకుడు బండి చంద్రయ్య నరేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 1800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ శంకుస్థాపనకు చేయాలి




గోదావరిఖని పట్టణం. మన. సాక్షి. గొంతుక .అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...రామగుండంలో 1ల800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు విషయంలో ఇటీవల మంత్రి వర్గంలో కేబినెట్ నిర?యం తీసుకోవడం గొప్ప విషయమని అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. అయితే ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రాంతానికి వీలైనంత తొందరగా వచ్చి ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని ఆయన కోరారు. తద్వారా ఈ ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు.గౌడ కులస్తులకు ఉపాధి...రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి వల్ల గౌడ కులస్తులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే చాలా వరకు గౌడ కులస్తులకు సంబంధించిన తాటి, ఈత చెట్లు పరిశ్రమల ఏర్పాటు కింద కనుమరుగయ్యాయని అన్నారు. అయితే వారి జీవనోపాధి కోసం సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను అప్పగిస్తే తాటి, ఈత వనాలను ఏర్పాటు చేయడం వల్ల వారికి జీవనోపాధి కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలి...సింగరేణిలో గత కొంతకాలం నుంచి పెండింగ్లో ఉన్న మారుపేర్ల బాధితులకు సంస్థలో వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కార్మికుల వారసులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సంబంధించిన విజిలెన్స్ ఎంక్వయిరీలు త్వరగా పూర్తిచేసి సంస్థలో ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరారు.విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలి

ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి 50 ఏళ్ల వయసు నిండిన వారికి పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. సూక్ష్మ పనులు నిర్వహించే వారు కంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా 50 ఏళ్లకే పెన్షన్లు ఇవ్వాలన్నారు.అదేవిధంగా పుస్తె- మట్టెలు తయారు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.



# వార్డు మెంబర్ మృతికి సంతాపం తెలిపిన సర్పంచ్

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఐనాపూర్ 11వ వార్డ్ మెంబర్ దండు భానుచందర్ కు సోమవారం రోజు నివాళులు అర్పించి మౌనం పాటించి ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష? ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ నేటి యువత మద్యానికి మత్తుకు దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిస కావద్దని ఒక ఉన్నతమైన ఆశయం కోసం పనిచేయాలని అప్పుడే గ్రామం ఆదర్శంగా ఉంటుందని చెప్పారు, చిన్న వయసులో భానుచందర్ అనాలోచిత నిర?యం వల్ల చనిపోవడం చాలా బాధాకరమని ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు క్షణికావేశం నిర?యం వలన దూరం అవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి మడికొండ బాల్ నర్సయ్య, పాలకమండలి సభ్యులు వేముల అంజయ్య, గనబోయిన మౌనిక, మల్లం మానస, పిన్నింటి రేఖ, దొమ్మాట అజిత్ రెడ్డి, మొగుళ్ళ ప్రశాంత్, లంబ సంధ్య రాణి, దండు రవీందర్, కొమ్ము కవిత, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు,

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: కొమురవెల్లి మండల కేంద్రంలోని విద్యార్థులు పట్టుదలతో చదవాలని, అప్పుడే దానికి తగిన ఫలితం వస్తుందని మండల విద్యాధికారి కోనేటి రవి పేర్కొన్నారు. సోమవారం రోజున ఆయన కొమురవెల్లి మండలం తపాస్ పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులను పరిశీలించారు. నేరుగా విద్యార్థులను ప్రశ్నలు అడిగి, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు రోజూ ఇంటి దగ్గర కనీసం రెండు గంటలపాటు చదవాలని సూచించారు. ఏవైనా సందేహాలు వస్తే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఉన్న ప్రతి అస్మస్యను పరిస్కరిస్తాం



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు గ్రామంలో ఉన్న ఎండి జానీమియా కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో వారికి వస్తున్న పింఛన్ను వాళ్ళ భార్య అయిన గోరేబి కి ఇవ్వాలని సెక్రెటరీకి సర్పంచ్ చెప్పడం జరిగింది. సమస్యలపై ఇంటింటికి వెళ్లి ప్రతి గల్లీని పరిశీలించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది. గ్రామంలోని డ్రైనేజీ మాన్యువల్సు పగిలిపోయి ఉన్న వాటిని తీసివేసి కొత్త వాటిని పెట్టాలని చెప్పడం జరిగింది. వీధి దీపాలు చెక్ చేసి లేని దగ్గర వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది నర్సరీ క్రీడా ప్రాంగణం చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తీసేయాలని నిర?యించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల లక్ష్మి, గ్రామ ప్రజలు శ్రీనివాస్ మహిపాల్ గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ నరేందర్ ఇకలేరు



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ స్టేషన్ విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో చేర్యాల పట్టణ శివారులోని గుర్జకుంట బ్రిడ్జి వద్ద కుక్క అడ్డురావడంతో వాహనం నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, సోమవారం రోజు మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, పోలీస్ శాఖ, స్థానిక ప్రజలను శోకసంద్రంలో ముంచింది.

# మాజీ సర్పంచుల అరెస్ట్ ల దుర్మార్గపు చర్య

## రాంపూర్ మాజీ సర్పంచ్ తివారి దినేష్




**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** తెలంగాణలోని గ్రామ పంచాయతీల మాజీ సర్పంచుల పదవీకాలం పూర్తయి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించలేదని రాంపూర్ మాజీ సర్పంచ్ తివారి దినేష్ అన్నారు. సోమవారం నుంచి జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో తమ సమస్యల పరిష్కరించాలని మాజీ సర్పంచుల సంఘం ఇచ్చిన పిలుపులకు హైదరాబాద్ వెళ్తారని ముందస్తు అరెస్టులు చేయటం దుర్మార్గమని అన్నారు. ఈ సందరరేగా మాజీ సర్పంచ్ దినేష్ మాట్లాడుతూ. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ హేయమైన చర్యకు నిదర్శనమని దినేష్ పేర్కొన్నారు. మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామీకం అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఐదేళ్లు డబ్బులు పెట్టి పని చేసిన తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ దినేష్ ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు రూ.1300 కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగుదొడ్లు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠ ధామం, మన ఊరు- మన బడి, పల్లె ప్రగతి, జీపీ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో ముస్త్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు పెడతాల ఎల్లారెడ్డి, దొమ్మట మాజీ సర్పంచ్ సొంటిరెక్కల బిక్షపతి ఉన్నారు. అనంతరం ఎస్ఐ నవీన్ సొంత పూచీ కత్తుపై వదిలి పెట్టారు.



# సొంత డబ్బులతో వాటర్ ప్లాంట్ ను వినియోగంలోకి తెచ్చిన సర్పంచ్

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ లోని పనిముట్లు చెడిపోవడంతో వాటిని బాగు చేయించకుండా అధికారులు మూసివేశారు. దీంతో ప్రజలు మినరల్ వాటర్ తాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని నెలల నుంచి వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో లక్షల విలువైన యంత్రాలు సైతం దెబ్బ తినే ప్రమాదం ఉందని దానికి మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు సోమవారం రోజు సర్పంచ్ శెట్టే కొమురయ్య దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ కొమురయ్య తమ సొంత డబ్బులు రూ, 50 వేలతో మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామస్థుల దాహాన్ని తీర్చారు. గ్రామ ప్రజల కోసం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు చేపట్టడం హర్షనీయమని గ్రామస్తులు కొమురయ్యను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని సర్పంచ్ కొమురయ్య పిలుపునిచ్చారు.

# మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు




**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా** : జిల్లా కేంద్రంలో సిఐ సత్యనారాయణ పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఐబి చౌరస్తాలో హెల్మెట్ లేకుండా వచ్చేవారిని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి తనిఖీలు చేస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ రాములు తెలిపారు.. ఈ సందరరేగా ఎస్ఐ రాములు మాట్లాడుతూ.. పోలీసులకు అన్ని రకాల వాహనదారులు అలాగే ప్రజలు పూర్తి సహకారం అందించాలని ట్రాఫిక్ ఎస్ఐ రాములు విజ్ఞప్తి చేశారు.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, అదేవిధంగా మద్యం సేవించి నడపవద్దని కోరారు. ఈ రెండు కారణాలతో ప్రమాదాలకు గురి అవుతూ ప్రాణాలను కోల్పోవద్దని, తీవ్రంగా గాయపడి మానసిక క్షోభతో జీవితకాలం బాధలు పడవద్దని ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాల్లో వాహనదారులు కావచ్చు ప్రజలు కావచ్చు ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని, వారు ఇబ్బంది పడవద్దు తమను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఎక్కువగా యువత ఈ రెండు కారణాలతో తనిఖీల్లో తమకు దొరుకుతున్నారని ఎన్ని సార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా కొంత మంది అవే తప్పు చేస్తున్నారని, వారి తల్లితండ్రులు పిల్లలకు ఇలాంటి విషయాల్లో నచ్చ జెప్పాలని సలహా ఇచ్చారు. కొందరు వాహనదారులు ఇలాంటి సందరరేగా పోలీసులను చూసి సందుల్లో గొందుల్లో పారిపోవడానికి ప్రయత్నిస్తూ కూడా ప్రమాదలకు గురి కావద్దని తెలిపారు.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కోరారు. ఈ వాహన తనిఖీలో ఎస్సైతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో బిజెపి ప్రభుత్వమే

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో బిజెపి ప్రభుత్వమే ఏర్పడుతుందని యువత నడుం బిగించాలని దేశం కోసం ధర్మం కోసం బిజెపిలో చేరాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు ఈరోజు కందుకూరు మండల పరిధిలోని ఆకుల మైలారం గ్రామంలో మొన్న జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉప్పు సురేష్ ఉప్పు మహేష్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు ఈ సందరరేగా మాట్లాడుతూ దేశం అభివృద్ధి కొరకు గ్రామాల అభివృద్ధి కొరకు బిజెపి జెండా ఎగురవేసే విధంగా యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆకుల మైలారం గ్రామ ఉపసర్పంచ్ అచ్చన సురేష్ వార్డ్ మెంబర్ జంగా చారి బిజెపి నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మేకల గొర్రెలకు నట్టల నివారణ మందులు తప్పక వేయించాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:**గొర్రెలు మేకల సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, గొర్రె మేకల కాపరులు నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలని మొండి గౌరెల్లి సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి, పశు వైద్య డాక్టర్ రేఖ అన్నారు. సోమవారం గ్రామంలో గొర్రెలకు మేకలకు నివారణ మందులను వేశారు. తదనంతరం గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను గొర్రెల మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిస్కరిస్తాం



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు గ్రామంలో ఉన్న ఎండి జానీమియా కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో వారికి వస్తున్న పింఛన్ను వాళ్ళ భార్య అయిన గోరేబి కి ఇవ్వాలని సెక్రెటరీకి సర్పంచ్ చెప్పడం జరిగింది. సమస్యలపై ఇంటింటికి వెళ్లి ప్రతి గల్లీని పరిశీలించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది. గ్రామంలోని డ్రైనేజీ మాన్యువల్సు పగిలిపోయి ఉన్న వాటిని తీసివేసి కొత్త వాటిని పెట్టాలని చెప్పడం జరిగింది. వీధి దీపాలు చెక్ చేసి లేని దగ్గర వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది నర్సరీ క్రీడా ప్రాంగణం చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తీసేయాలని నిర?యించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల లక్ష్మి, గ్రామ ప్రజలు శ్రీనివాస్ మహిపాల్ గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారం రైతులు

-నంది వనపర్తి సర్పంచ్ రాయ్ కంటి విజయ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని, రైతుల సేవలను గుర్తించి నూతన గ్రామ సర్పంచ్ రాయ్ కంటి విజయకుమార్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతర సేవలు అందిస్తున్న రైతులను గుర్తించి,వారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, రైతుల కృషి దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమని, రైతుల సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోగికార్ రమేష్, వంగూరు సాయి గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా?



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర?నాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్యని అన్నారు.పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కోట్ల రూపాయలు బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ కు తరలించడం దారుణమని అన్నారు.వందల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయన్నారు .సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.



# ఎబీవీపీ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ


మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ శాఖ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కన్వీనర్ గుంటిపల్లి కార్తీక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యొక్క తెలంగాణ ప్రాంత రాష్ట్ర మహాసభలు జనవరి 3,4,5 శంషాబాద్ లో నిర్వహించడం జరుగుతుంది.ఈ రాష్ట్ర మహాసభల్లో విద్యార్థుల సమస్యల మీద మరియు రాష్ట్ర స్థితిగతుల మీద తీర్మానాలు ప్రవేశపెట్టి విద్యార్థి నాయకులు ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది.ఈ యొక్క రాష్ట్ర మహాసభలను రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో తోట హృతిక్ సాయి,ఎబీవీపీ నగర కార్యదర్శి సాయి,ఎబీవీపీ జిల్లా నాయకులు మహేందర్,కనక రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 40 అర్జీలు

పెండింగ్ లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:)రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 40 ఫిర్యాదులు అందాయి.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా నిరంతర సమీక్ష నిర్వహిస్తూ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 21,ఇతర శాఖలకు 19 అర్జీలు అందగా,మొత్తం 40 దరఖాస్తులు నమోదు అయ్యాయి.ఈ



ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జనవరి 1న లాంఛనంగా నుమాయిష్ ప్రారంభం....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 29 హైదరాబాద్ 85వ ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ కు నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ ముస్తాబైంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు .జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌లో దేశం నలుమూలల నుంచి వచ్చే వ్యాపారులు సుమారు 1050 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. 20 ఫుడ్ స్టాల్స్ కూడా ఏర్పాటు కానున్నాయి. కాగా.. సుమారు 25 లక్షల వరకు సందర్శకులు వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సొసైటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు . ఎంట్రీ టికెట్ రూ.50గా నిర?యించారు. సాధారణ రోజుల్లో ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోకి సందర్శకులను అనుమతిస్తారు. నుమాయిష్ ఎగ్జిబిషన్‌ను దృష్టిలో పెట్టుకొని టీఎస్ ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడపనుంది. నాంపల్లి, గాంధీభవన్ మెట్రో స్టేషన్లు ఎగ్జిబిషన్ కు వచ్చే సందర్శకులకు ఎంతో సౌకర్యంగా మారనున్నాయి. నుమాయిష్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు తలెత్తకుండా మెట్రో సమయాన్ని పొడిగించాలని సొసైటీ నిర్వాహకులు మెట్రో అధికారులను కోరారు. ఇదిలా ఉండగా.ప్రత్యేకంగా మెట్రో రైల్ కోసం స్పెషల్ టికెట్ కౌంటర్ కూడా ఏర్పాటు చేయనుంది.

# స్నేహ కాంతుల దివ్య మాల

పోసాన్ పల్లి లో బాల్న వెంకయ్య పదవీవిరమణ



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: కొమురవెల్లి మండల కేంద్రంలోని పోసాన్ పల్లి ప్రధానోపాధ్యాయులు ఎంపియుపిఎస్ పాఠశాలలో ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విశ్రాంత విద్యాధికారి జి రాములు మాట్లాడుతూ తను పనిచేసిన పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మంచి చదువును అందించారని, పిల్లలకు భవిష్యత్తులో మంచి మార్గం వెంట ఉండాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రాజేశం, శ్రీనివాసరావు కెవియన్ రెడ్డి, పొల్ల వెంకటేశం, సత్యనారాయణ, విమలాకర్, కొండయ్య, బుట్టి భీపాల్ కొమురవెల్లి మండల విద్యాధికారి కే రవి, కాంప్లెక్స్ హెచ్ఎం బి రమేష్, ముస్త్యాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభా ధ్యక్షుడు రామ్ కిషన్ పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా ఉప సర్పంచ్ ఫోరం

అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్‌కు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగాం జిల్లా ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా పండుగ హరీష్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్,రాజ్యసభ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష?య్య తమ తమ నివాసాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధనకు, గ్రామీణ ప్రజాస్వామ్య బలోపేతానికి ఉప సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పండుగ హరీష్ ముదిరాజ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పండుగ బాలు ముదిరాజ్,నీల గట్టయ్య,నీల రాజు,గోరట్ల గిరి,ఉత్తెపు సతీష్,రాజేందర్,బాలయ్యరాందేవ్ యాదవ్ తదితరులు, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.



# మేకల గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు వాడాలి

-రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన్న మమత శ్రీశైలం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు తప్పకుండా వాడాలని గ్రామ సర్పంచ్ అచ్చన్న మమత శ్రీశైలం, పశు వైద్యాధికారి ఆనంద్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత నట్టల నివారణ మందులు జీవాల పెంపకం దారులు తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, వార్డ్ మెంబర్ అచ్చన్న శ్రీకాంత్, వెటర్నరీ అసిస్టెంట్ పురుషోత్తం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన కటారి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 29 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామంలో మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ బాధినేని రాజేందర్ తండ్రి ఇటీవల కాలంలో మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రముఖ పాత్రికేయ విలేకరి సందవేణి ప్రభాకర్, మాతృమూర్తి ఇటీవల కాలంలో మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,పెగడపెల్లి మండల నంచర్ల గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాతృమూర్తి ఇటీవల కాలంలో మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపినరు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్,జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు, మాజీ ఎంపీటీసీ రఘుపతి,కిష్టం పేట రమేష్ రెడ్డి,రాజేందర్,శ్రీనివాస్, మద్దూరి నవీన్,తిరుపతి,కృష?, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డిలో యూరియా కొరత లేదు.

## కలెక్టర్ నారాయణ రెడ్డి



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29:)రంగారెడ్డి జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయిలో కొనసాగుతోందని తెలిపారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని యూరియా పంపిణీ కేంద్రాల్లో అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు.రైతులకు సౌకర్యవంతంగా,క్రమబద్ధంగా యూరియా పంపిణీ జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.విక్రయ కేంద్రాల్లో రైతులకు స్పష్టంగా కనిపించే విధంగా స్టాక్ వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.యూరియా సరఫరా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని,అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు.అలాగే విక్రయ కేంద్రాలకు యూరియా సరఫరా తగినంతగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అంతరాయం లేకుండా స్టాక్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయంలో బెల్లాల్ ఉప సర్పంచ్ అన్నపూర?

# నీలకంఠం గౌడ్ కు ఆత్మీయ బంధువుల ఘన సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో బోధన్ నియోజకవర్గంలోని బెల్లాల్ గ్రామ ఉప సర్పంచ్ గా జల్ల అన్నపూర? నీలకంఠం గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్ఠేగామేడారం సమ్మక్క సారలమ్మ ఆలయంలో ఆత్మీయ బంధువులతో కలిసి అమ్మవార్లకు బంగారాన్ని సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఉపసర్పంచ్ దంపతులను ఆలయ ప్రాంగణంలో ఆత్మీయ బంధువులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను విడతల వారీగా ఎమ్మెల్యే ద్వారా నిధులను సేకరించి పరిష్కరిస్తానని వెల్లడించారు.

# నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. జి.సుజాత

మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి డా.జి.సుజాత...



జగిత్యాల జిల్లా డిసెంబర్ 29 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి గా నియమితులైన శ్రీమతి డా. జి సుజాత జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్ఠేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి వైద్య,ఆరోగ్యశాఖకు గుర్తింపు తేవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి డా. జి. సుజాత కు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

# పుట్టినరోజు వేడుకల్లో బిసి కమిషన్ మెంబర్ రంగు బాల లక్ష్మి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఉపాధ్యాయిని,కవయిత్రి,నటి కొట్టె శ్రీలత శ్రీనివాస్ దంపతుల కూతురు యసీక్రశ్రీ మొదటి జన్మదిన వేడుకలు సోమవారం జనగామ వైఎస్ఎస్ఆర్ భవన్ లో ఘనంగా జరిగాయి.ఈ పుట్టినరోజు వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ రంగు బాల లక్ష్మి,శ్రీనివాస్ తో పాటు చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి,కవులు కళాకారుల ఐక్య వేదిక జి.వై.గిరి పౌండేషన్ జి.క ృష?, అభినందన సోషల్ కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి,కవి హ ృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్,గొలుసుల నర్సయ్య,కవయిత్రి డా.మాదంశెట్టి వరూధిని,డిఒపి శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా

# కోలీకపోగు సర్వేశ్వరరావు.



సత్తుపల్లి డిసెంబర్ 29 మన సాక్షి న్యూస్:సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా కోలీకపోగు సర్వేశ్వరరావు.ఖమ్మం జిల్లా సిఐటియు 12వ మహాసభలో ఈ నెల 27, 28 తేదీల్లో ఖమ్మం పట్టణంలో మంచికంటి భవన్ లో ఘనంగా నిర్వహించటం జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభలు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది సత్తుపల్లి పట్టణానికి చెందిన సిఐటియు నాయకులు కోలికపోగు సర్వేశ్వరరావు ను సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, గత కొద్ది సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అంచ అంచలుగా ఎదిగిన కార్మిక నేత గా ఎల్లప్పుడూ కార్మిక పక్షాన పోరాడుతూ గుర్తింపు తెచ్చుకున్నారు. కొలిగాపోగు సర్వేశ్వరరావు ను జిల్లా నాయకత్వం జిల్లా కమిటీలకు తీసుకోవడం జరిగింది.ఈ ఎన్నిక పట్ల పలు ప్రజా సంఘాలు

సామాజిక సంఘాలు పట్టణ ప్రముఖులు, వివిధ కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దోమల నిర్మూలనకై ఫాగింగ్



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక ,ఫెర్టిలైజర్ సిటీ సోమవారం రామగుండం నగరపాలక సంస్థ 21వ డివిజన్ లోని ,ఎలకలపల్లి లక్ష్మీపురం వీర్లపల్లి లో డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులను కలిగించే దోమల నో నిర్మూలించుటకై ఫాగింగ్ చేయడం జరిగింది పరిసరాల పరిశు భ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యవంత జీవితానికి భద్రత అని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయనీ వెంకటేశ్వర్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏరియా సానిటరీ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ సిబ్బంది కనుకుంట్ల శివకుమార్ జావిద్ తోపాటు అశోక్ శర్మ, ప్రభంజన్ రెడ్డి, జేపీ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరి ఖాతాలో ఎస్ బి ఐ ఇన్సూరెన్స్ ఉండాలి



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అంజయ్య... జగిత్యాల జిల్లా డిసెంబర్ 29 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెలుగుమట్ల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గొల్లపెల్లి శాఖ నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని వెలుగుమట్ల గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు బ్యాంక్ మేనేజర్ అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఖాతాదారులు తమ తమ ఖాతాలో ఎస్.బి.ఐ ఇన్సూరెన్స్ కలిగుండాలి ఖాతాదారుల చరవానికి గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు సిబ్బంది మని మాట్లాడుతూ మీ యొక్క ఖాతా మరియు ఏటీఎం వివరాలు అడిగినప్పుడు ఖాతాదారులు చెప్పకూడదని తెలియజేస్తూ సైబర్ నేరగాళ్లు చరవానికి ఎస్ఎంఎస్ పంపి యూపీఐ పిన్ నంబర్స్ వివరాలు అడుగుతారు ఖాతాదారుడు చాకచవితినంగా వ్యవహరించి బ్యాంకు సిబ్బంది సంప్రదించాల్సిందిగా అదేవిధంగా ఫోన్ పే గూగుల్ పే అవగాహన కళా జాతర బ ృందం ద్వారా అవగాహన కలిగించినరు ఇట్టి కార్యక్రమంలో వెలుగుమట్ల గ్రామ సర్పంచ్ నక్క స్రవంతి జములాకర్ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ ఖాతాదారులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోరం అభివృద్ధికి కృషి చేస్తా

### మండలంలో అన్ని గ్రామాల సంక్షేమానికి పెద్ద పీట



మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి డిసెంబర్29 వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన రంగి క ృష?ను వెల్దుర్తి మాజీ ఎంపీపీ సునీత ప్రతాప్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్ఠేగా వారు మాట్లాడుతూ.. బీసీ వర్గానికి చెందిన జలాల్ పూర్ గ్రామ సర్పంచ్ రంగి క ృష? సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా ఎన్నుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అన్ని గ్రామాల సర్పంచ్ లకు క ృతజ్ఞతలు తెలియజేశారు. నేడు బిసి వర్గ నాయకులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని ఇకనైనా బిసి నాయకులు ముందుకు వచ్చి అన్ని రంగాలలో మనం ఉన్నామని స్వార్థపర రాజకీయం చేయకుండా మన బీసీ నాయకులు మమేకంతో ఉండి బీసీ వర్గాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. సర్పంచ్ ఫోరంల అధ్యక్షునిగా ఎన్నుకోవడంలో బీసీ నాయకులను అణగదొక్కే విధంగానే బిసి నాయకుడు సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కావద్దు అని ఎన్నో రకాలుగా ప్రయత్నించినా కూడా మన్నే వారి జలాల్పూర్ రంగి క ృష? తన అభ్యుదత క ృషితో తాను వెల్దుర్తి మండల బిసి నాయకుడిగా సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకోవడం బిసి నాయకులకే గర్వకారణమన్నారు. కుల మత విభేదాలతో కాకుండా అందరం కలిసి ఉండాలని భావనతోనే జలాల్ పూర్ సర్పంచ్ రంగి క ృష?ను సన్మానించినట్లు వెల్దుర్తి మాజీ ఎంపీపీ సునీత ప్రతాప్ రెడ్డి తెలిపారు

## చేగుంట అభివృద్ధి దేయంగా ముందుకు వెళ్లాలి

# సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ అన్నారు



మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు

డిసెంబర్ 29

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో సీఎంఆర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ లో రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న గతంలో ఎన్నోసార్లు గ్రామపంచాయతీకి వెళ్లి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోని అధికారులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సంద్రుగ్గు స్రవంతి సతీష్ కి వివరించడం జరిగింది.వెంటనే స్పందించిన సర్పంచ్ కాలనీ వాసులు కోరిక మేరకు మొరం పోసి రోడ్లు బాగు చేశారు . సీఎంఆర్ కాలనీ వాసులు అందరి తరపున సర్పంచ్ కి ధన్యవాదాలు, చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సంద్రుగు, స్రవంతి,సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా లయన్స్ కెవి రమేష్ రాజు జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా, లయన్ కే. వి. రమేష్ రాజు ఎక్స్. జైలు అడ్వైసరీ మెంబెర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఇబ్రహీంపట్నం లోని గవర్నమెంట్ హై స్కూల్ లో కరాటే షాటో బూడో కరాటే అసోసియేషన్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు సుమారు 20 మందికి కరాటే బెల్ట్స్, సర్టిఫికేట్ లు, స్టీల్ వాటర్ బాటిల్స్ అందచేయడం జరిగింది. రామోజీ ఫౌండేషన్ స్కూల్, నాగన్ పల్లి, జి పి హెచ్ ఎస్, ఆరుట్ల, జి హెచ్ ఎస్, ఇబ్రహీంపట్నం స్కూల్స్ కి చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రాండ్ మాస్టర్ అశోక్ కుమార్, సురేష్, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి దేవతల చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ లో

# పాల్గొన్న సర్పంచ్ దండెం ఆదర్శ్





మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 29

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దేవతల చెరువులలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు గంగపుత్రుల సహకారంతో గ్రామ సర్పంచ్ దండం ఆదర్శ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఉచితంగా పంపిణీ చేసిన తెలంగాణ ప్రభుత్వం సుమారు 1’15’810 చేప పిల్లలు పంపిణీ చేశారు ఈ సందరరేగా గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మత్స్యకారులు అభివ ృద్ధి కోసం ప్రభుత్వం మూడు రకాల చేప పిల్లలని రవ్వ ఉబ్బ మిర్గ రకాలు ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదర్శ్ వార్డ్ మెంబర్లు మహేష్ గౌడ్ పవన్ రాజ్ మంగళపల్లి శ్రీనివాస్ సురేష్ యాదగిరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్

## ప్రధాన కార్యదర్శి గా చేగుంట తోడుపునూరి రాజు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు డిసెంబర్ 29 మెదక్ జిల్లా, చేగుంట మండలం, తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా, చేగుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు శ్రీ తోడుపునూరి రాజు ఎన్నికైనారు. ఆదివారం నాడు హైదరాబాద్ లోని కెమిస్ట్ భవనం లో జరిగిన 33 జిల్లాల, 48000 ( నలభై ఎనిమిది వేయిల)మెడికల్ షాపులు గల తెలంగాణ రాష్ట్ర స్థాయి టిటిసిడిఏ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలలో టిటిసిడిఏ అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తొడుపునూరి రాజు, కోశాధికారిగా పెండం క ృష? కుమార్ లు గెలుపొందినారు. మెదక్ జిల్లా కు చెందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు గెలుపొందడంతో, ఉమ్మడి మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు అందరు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ సమస్యల సమావేశానికి భారీ స్పందన



జగిత్యాల జిల్లా డిసెంబర్ 29 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంభీమ్ రాజు పల్లి గ్రామం లో ని గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన విద్యుత్ సమస్యల సమావేశానికి రైతుల నుంచి భారీ స్పందన లభించింది. గ్రామంలో త్రీ పేజ్ ట్రాన్స్ఫార్మర్ ఒకటే ఉండగా లో వోల్టేజ్ సమస్యతో చాలాకాలంగా రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటం, కరెంటు మోటార్లు కాలిపోవడం, వాటిని మరమ్మత్తులు చేసుకోవడానికి రైతులు వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గ్రామంలో చిన్నపాటి గాలివానకే విద్యుత్ అంతరాయం కలగడం, తరచూ ట్రిప్ అవడం ఇలాంటి అనేక సమస్యలు ఉండేవి. అలాగే విద్యుత్ స్తంభాల కొరత ఉంది. విద్యుత్ మోటర్లు కలిగి ఉన్నప్పటికీ కనెక్షన్ లేని రైతులు ఉండగా.. సర్వీస్ కలిగి ఉన్న రైతులకు లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా వేధించేది. అలాగే పెండింగ్ బిల్లుల సమస్య కూడా ఉంది.ఇలా అన్ని సమస్యలను పరిష్కరించేందుకుగాను సర్పంచ్, ఉప సర్పంచ్ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ సమస్యల సమావేశంకు రైతుల నుంచి భారీ స్పందన లభించింది. సమస్య ఉన్న ప్రతి రైతు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించడం జరిగింది. ప్రతి సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు. ట్రాన్స్ఫార్మర్ పరిధిలోని మోటర్ కనెక్షన్లు కలిగి ఉన్న 90 మంది రైతుల కోసం విద్యుత్ అంతరాయం లేకుండా, లో వోల్టేజ్ సమస్య ఉండేందుకు అదనంగా మూడు నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే నూతనంగా 25 నుంచి 30 విద్యుత్ మోటర్ కనెక్షన్ పొందేందుకు రైతులు ముందుకు వచ్చారు. పెండింగ్ బిల్లులు ఉన్న రైతులు విద్యుత్ శాఖ సిబ్బందికి చెల్లించడం జరిగింది. అలాగే గ్రామంలో అవసరం మేరకు నూతనంగా స్తంభాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలో గాని, రైతులకు మోటార్లకు విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపుతామని.. విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి సమస్య తలెత్తకుండా పగడ్బందీగా పనిచేసేందుకు క ృషి చేస్తామని సర్పంచ్ ఉపసర్పంచ్ సభాముఖంగా తెలియజేయడం జరిగింది. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఇందుకు గాను రైతుల నుంచి భారీ స్పందన లభించడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారం రోజుల్లో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ కొలగాని శ్రీలత- గంగా చారి, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, విద్యుత్ శాఖ ఏ ఈ రాకేష్,ఏ ఎల్ ఎం ఆదర్శ్ పాలకవర్గం, గ్రామ పెద్దలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# నూతన సర్పంచులకు ఎంపీ చిరుకానుక అందజేత



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులందరికీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చిరుకానుకగా స్వీట్స్ పంపించి శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, సర్పంచ్ ఇజ్జగిరి రాములు, జెర్రిపోతుల రాజు, బేజాడి సిద్ధులు,చిక్కుడు కృష్ణ, ఇజ్జగిరి నరేష్, ఇప్ప శ్రీధర్ రెడ్డి, నల్ల మహేందర్, లింగాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.